ప్రజాశక్తి

శుక్రవారం 29 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

యథేశ్చగా గ్రావెల్ అక్రమ రవాణా

చేబ్రోలు మండలంలో తవ్వకాలపై అధికారుల ప్రేక్షకపాత్ర - ఎమ్మెల్యే రోశయ్య, నరేంద్ర మధ్య మాటల యుద్ధం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో గనులు, భూగర్భ వనరుల దోపిడీ యథేశ్చగా కొనసాగుతోంది. ప్రధానంగా ఎర్రమట్టి తవ్వకాల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఈ పార్టీ నాయకులు సహజ వనరులను దోచుకోవడం పరిపాటైంది.డ ప్రధానంగా పొన్నూరు నియోజకవర్గంలో ఖరీదైన గ్రావెల్ దోపిడీ సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నా నియంత్రించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. మొక్కుబడి తనఖీలు చేసి జరిమానాలు మినహా అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయడంలో గనులు, భూగర్భ వనరుల శాఖ పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ నేతలంతా మైనింగ్ మాఫియాలో భాగస్వాములు కావడంతో అధికార యంత్రాంగం ప్రేక్షకపాత్ర పోషిస్తోంది.

చేబ్రోలు మండలం శేకూరు, వీరనాయకుని పాలెం, శెలపాడు,వేజెండ్ల, సుద్దపల్లి, చేబ్రోలు, వడ్లమూడి సమీప గ్రామాలలో పెద్ద ఎత్తున జరిగిన గ్రావెల్ తవ్వకాలు నాలుగేళ్లుగా కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాలకు గ్రావెల్ తరలి పోతోంది. చేబ్రోలు మండలంలోని ఐదారు గ్రామాల్లో 100-200 అడుగుల లోతులో గుంతలు పెట్టి తవ్వుతున్నారు. ఆటల కోసం వెళ్లిన పిల్లల వీటిల్లో పడి మృత్యువాత పడిన ఘటనలు జరిగినా యంత్రాంగం స్పందించడం లేదు. భారీగా నిర్వహించిన తవ్వకాల్లో నీరు నిలబడిపోతోంది. ఏది రోడ్డు, ఏది కందకమో అర్థంకాని పరిస్థితి నెలకొంటోంది. చేబ్రోలు మండలం నుంచి ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాలకు ఎర్రమట్టి రవాణా అవుతోంది. నిర్మాణాలకు ఎర్రమట్టికి బాగా డిమాండ్ ఉండటంతో ఎక్కువ మంది నిర్మాణ దారులు ధర ఎంతైనా ఈ మట్టిని కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నారు. వందలాది ఎకరాల్లో తవ్వకాలు కొనసాగుతున్నాయి. కొంత భూమికి అనుమతి తీసుకుని దానికి పదింతల భూమిలో తవ్వకాలు జరిపినా పరిశీలించే శక్తి అధికారులకు లేకుండా పోతోంది.

అధికారులు, అధికార పార్టీ నాయకులకు మధ్య పెద్ద ఎత్తున డబ్బుచేతులు మారుతుందనే విమర్శలు ప్రభలంగా విన్పిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల ఆశీస్సులతో ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య నాలుగున్నరేళ్లలో రూ.2200 కోట్ల గ్రావెల్‌ను దోచుకున్నారని మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. అయితే గ్రావెల్ మాఫియా డాన్ దూళిపాళ్ల 2019 వరకు వేలాది కోట్లు దోచుకున్నారని ఎమ్మెల్యే కిలారి రోశయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తరచూ ఇదే అంశంపై వీరిద్దరి మధ్య మాటలయుద్ధం జరుగుతోంది. కానీ అక్రమ మైనింగ్ మాత్రం ఆగడం లేదు. 700 ఎకరాల్లో సుమారు 125 కోట్ల టన్నుల గ్రావెల్‌ను గత నాలుగున్నర ఏళ్లలో అధికారంతో దోచేశారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. టిడిపి హయాంలోనే వందల కోట్ల గ్రావెల్ నిల్వలు దోపిడీకి గురయ్యాయని రోశయ్య చెబుతున్నారు. తాము జగనన్న కాలనీలకు మట్టి కావాలంటే ఇస్తున్నామని, అక్రమ తవ్వకాలు ఏమీ లేవని రోశయ్య చెబుతున్నారు. టిడిపి హయాంలో కంటే ఇప్పుడు పన్నుల చెల్లింపులు, ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందంటున్నారు.

గుంటూరులో మాట్లాడుతున్న సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

3వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

చెవిలో పూలతో నిరసన - సిపిఎం, ప్రజా సంఘాల మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె గురువారం 3వ రోజుకు చేరుకుంది. గుంటూరు, నరసరావుపేట సమ్మె శిబిరాల్లో కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, కౌలురైతు సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు కె.రామారావు,



నరసరావుపేటలో..

ఎ.ప్రసాదరావు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల్ని పొగడ్తలతో ముంచెత్తిన పాలకులు ఆ తర్వాత వారి సంక్షేమాన్ని మాత్రం పట్టించుకోవట్లేదన్నారు.

2లో

ముఖ్యమంత్రికి అంగన్‌వాడీల పోస్టు కార్డులు

17వ రోజుకు సమ్మె - అంగన్వాడీలను దూషించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, దాడి చేసిన వైసిపి నాయకులపై వినుకొండలో పోలీసులకు అఖిలపక్షం నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు, వినుకొండ

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీల సమ్మె కొనసాగింది. గుంటూరులో సమ్మె శిబిరాన్ని వివిధ సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలపగా పల్నాడు జిల్లా వినుకొండలో అంగన్వాడీలు, నాయకుల పట్ల ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దూషణలకు దిగడాన్ని ఖండిస్తూ వినుకొండలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరం నుండి అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పోస్టులు రాశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గత ఎన్నికల హామీ ప్రకారం తెలంగాణ కంటే వెయ్యి రూపాయాల అదనపు వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడేషన్ తదితర సమస్యలను పోస్టు కార్డులో పొందుపరిచారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఉన్న తపాలా బాక్స్‌లో కార్డులు వేశారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ 17 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సమ్మెను విఫలం చేయాలని ప్రభుత్వం కుట్రను చేదిస్తూ అంగన్‌వాడీలు ఐక్యంగా సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇదే మొండి వైఖరి కొనసాగిస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో

2లో

గుంటూరులో సిఎంకు రాసిన పోస్టు కార్డులు చూపిస్తున్న అంగన్‌వాడీలు

వినుకొండ సమ్మె శిబిరంలో అఖిలపక్ష పార్టీల నాయకులు

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

భూసేకరణ పూర్తి చేయండి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైల్వే ఎల్‌సి గేట్లకు సంబంధించి సత్తెనపల్లి, పెదకూరపాడు, దాచేపల్లి ప్రాంతాల్లో భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు సత్తెనపల్లి ఆర్‌డిఒ, మూడు మండలాల తహశీల్దార్లు, రైల్వే డిఆర్‌ఎం ఆఫీస్ అసిస్టెంట్ ఇంజినీర్ జగన్మోహన్‌రావుతో జెసి శ్యామ్‌ప్రసాద్‌తో కలిసి గురువారం సమీక్షించారు. వచ్చే నెల 27 నాటికి పూర్తి చేసి భూమిని అప్పగించాలన్నారు.

కౌలు రైతులకు విరివిగా రుణాలివ్వాలి : కలెక్టర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు

8లో

విజె ఫ్రాంక్లిన్‌కు ఎమ్మెల్సీ లక్ష్మణరావు నివాళి

ప్రజాశక్తి - మాచర్ల

పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, యుటిఎఫ్ మాజీ నాయకులు ఫ్రాంక్లిన్ అనారోగ్యం మరణించిన నేపథ్యంలో భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సందర్శించి నివాళులర్పించారు. పలు ఉద్యమాల్లో ఫ్రాంక్లిన్ కృషిని గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గాలిబ్, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఆయేషా సుల్తానా, కిరీట్ రెడ్డి, జెవికెఎస్ ప్రసాద్ తదితరులున్నారు.

వ్యూహం సినిమాను నిషేధించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

'వ్యూహం' సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ రద్దు చేయాలని, ఆ సినిమాను నిషేధించాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేశారు. 'వ్యూహం' సినిమా దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కల్యాణ్‌ల పరువుకి భంగం కలిగించడంతో పాటు కించపరిచే విధంగా సినిమా ఉందని అన్నారు. రామ్‌గోపాల్‌వర్మని పట్టుకొచ్చి అప్పజెప్పిన వారికి రూ.1.16 కోట్లు బహుమతిగా ఇస్తామని వ్యాఖ్యానించారు.



వరిలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి - బెల్లంకొండ

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెంలో గురువారం వరిలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. రైతు బాదం పిచ్చిరెడ్డి పొలంలో 5x5 మీటర్ల విస్తీర్ణంలో 12.590 కిలోల తడి దాన్యం దిగబడి వచ్చింది. కంకర అల్లపరెడ్డి పొలంలో 13.490 కిలోల దిగుబడి వచ్చిందని మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఎం.సాయికిరణ్, రైతులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట : మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని చైర్మన్ షేక్ రఫాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ సాధారణ నిధులకు సంబంధించిన 2023-24 సంవత్సరం సవరించిన ఆదాయ-వ్యయ అంచనాలు, 2024-25 ఆదాయ అంచనాలను ఆమోదం కోసం సమావేశం ముందుకు తెస్తామని పేర్కొన్నారు.

కంది సాగుపై అవగాహన

ప్రజాశక్తి - నాదెండ్ల : మండలంలోని గణపవరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కంది పంటలో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు డిడిఎ శివకుమారి పలు అంశాలను వివరించారు.

వైసిపిలో భగ్గుమన్న ముఠా పోరు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలీసు స్టేషన్ వద్ద గజ్జల బ్రహ్మారెడ్డి అనుచరులు

నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుకూల వ్యతిరేక వర్గాలమధ్య గురువారం ఘర్షణ జరిగింది. ఎమ్మెల్యే వర్గీయులైన జీడిసిసి బ్యాంక్ డైరెక్టర్ వట్టి కొండ ఆంజనేయులు నరసరావుపేట జడ్పిటిసి పి చిట్టిబాబు, పౌడ చైర్మన్ మిట్టపల్లి రమేష్ బాబు, రొంపిచర్ల ఎంపిపి గడ్డం వెంకట్రావు ఇతర ముఖ్య నాయకులు స్థానిక ప్రకాష్ నగర్ లోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని తన సామాజిక వర్గానికి చెందిన నాయకుల కంటే ఎక్కువగా ఎస్.సి,ఎస్టీ, బిసిలకు పదవులు కట్టబెట్టారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకే టిక్కెట్ ఇస్తారని పోటీ చేసి గెలుస్తారని అన్నారు. ఈ సమయంలో సయ్యద్ హుస్సేన్ అనే నాయకుడు అక్కడికి చేరుకుని ఎమ్మెల్యే అనుచరులను దూషించాడు. ముందు సర్ది చెప్పగా

ఎమ్మెల్యేకు వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన నాయకుడిపై దాడి

వినకపోవడంతో ఎమ్మెల్యే వర్గీయులు దాడి చేశారు. తరువాత సయ్యద్ హుస్సేన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఉన్న ఒక కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.ఏ హనీఫ్ తన అనుచరుడ్ని అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి వర్గీలను వెంటబెట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులకు డాక్టర్ గజ్జల వర్గీయులకు వాగ్వివాదం చోటుచేసుకుంది.రాత్రి 10 గంటల వరకు హనీఫ్ అనుచరుడు సయ్యద్ హుస్సేన్ పోలీసుల అదుపులో ఉన్నాడు. కేసు పూర్వాపరాలు గురించి అడిగిన విలేకరులకు పోలీసులు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయారు.

చంపిన వారే దండలేస్తున్నారు : మంత్రి రాంబాబు



ప్రజాశక్తి - మాచర్ల

వంగవీటి మోహన్‌రంగా ఎదుగుదలను ఓర్వలేక అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి నాయకులు హత్య చేశారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో వంగవీటి మోహన్‌రంగా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగా కాంస్య విగ్రహన్ని మంత్రి రాంబాబు గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఉన్న వంగవీటి మోహన్‌రంగాను అప్పటి హోమ్‌మంత్రి కోడేల శివప్రసాదు సహకారంతో దారుణంగా హత్య చేశారని, ఇప్పుడు అదే పార్టీ నాయకులు కాపు సామాజిక తరగతి ఓట్ల కోసం రంగా విగ్రహం చుట్టూ తిరితున్నారని విమర్శించారు. అనంతరం కాపు కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, నాయకులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, కె.చలమారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వై.శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ ఎం.చినఏసోబు, మాజీ చైర్మన్ టి.కిషోర్, కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లు, జడ్పిటిసి మల్లుస్వామి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వెల్దుర్తి మండలం కళ్లకుంట, దుర్గి మండలం అడిగొప్పల గ్రామాలకు చెందిన పలువురు టిడిపిని వీడి వైసిపిలో చేరగా వారికి మంత్రి రాంబాబు కండువాలు కప్పారు.

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని ప్రజలకు ఓటు హక్కు వినియోగించుకొనే విధానాన్ని అమరావతి సచివాలయం నందు ఓటింగ్ మిషన్ ద్వారా ఈవీఎం, మాప్ పోలింగ్ అవగాహన గురువారం తహసీల్దార్ విజయశ్రీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుషులు, మహిళలు ఓటు హక్కు వినియోగాన్ని విధానాన్ని స్వయంగా చూసి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి, ఉప సర్పంచ్ నిమ్మా విజయ సాగర్ బాబు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నూజెండ్ల

మండలంలోని పుచ్చనూతల పంచాయతీ పరిధిలో రవ్వవరం గ్రామ సచివాలయంలో ఓటర్లకు విఆర్వో పద్మ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తును నడిపించేది యువతేనని, ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశమని, ప్రతియువత ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్యవవస్థలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తికానున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, అందుకు కావలసిన ఫారాలు బూత్ లెవల్ అధికారుల వద్ద ఉంటాయని లేదా ఎన్నికల కమిషను వెబ్సైట్ నందు నేరుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఓ పద్మ పాల్గొన్నారు.

టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - నాదెండ్ల : ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్య శ్రీ గా మారిందని మాజీ మంత్రి చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఎద్దేవ చేశారు తెలుగుదేశం పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు మండలంలోని చందవరం గ్రామంలో నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ కాటూరి మెడికల్ కాలేజీ సంయుక్త గా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని ఈ విధంగా ప్రసంగించారు ఈ వైద్య శిబిరం నందు గుండె ఊపిరితిత్తులు బీపీ షుగర్ కంటి పరీక్షలు చెవి ముక్కు సంబంధిత వ్యాధులకు సంబంధించిన వైద్యులు పాల్గొని ఉచితంగా 300 మందికి మందులు



పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట జనసేన పార్టీ నాయకులు రాజా రమేష్ మండల టిడిపి పార్టీ నాయకులు బండరపల్లి సత్యనారాయణ చందవరం గ్రామ టిడిపి నాయకులు ఎం ఎం వెంకట్రామిరెడ్డి పుల్లారెడ్డి పాల్గొన్నారు

3వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ కార్మికుల్లో 70 శాతానికి పైగా పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలేనని, వారిని మోసం చేయడం దారుణమని అన్నారు. పట్టణాలను శుభ్రంగా ఉంచటానికి తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న వారికి తగిన వేతనాలు లేకపోవటం అత్యంత బాధాకరమన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తా అని హామీ ఇచ్చి, నాలుగున్నరేళ్లవుతున్నా అమలు చేయకపోవడం సరికాదన్నారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారమయ్యే వరకూ సమ్మె కొనసాగించాలని, కార్మికులకు సిపిఎం, ప్రజా సంఘాలు అండగా ఉంటాయని పిలుపునిచ్చారు. గుంటూరు సమ్మెలో ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఇంజినీరింగ్ విభాగం కన్వీనర్ పి.శ్రీనివాసరావు, పి.పూర్ణచంద్రరావు, యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు శివయ్య, కె.భాగ్యరాజు, వెహికల్ షెడ్ విభాగం కార్యదర్శి వై.ప్రభుదాసు నాయకులు కె.మరియదాసు, జి.శ్రీనివాసరావు, ఝాన్సీ, కె.సౌరమ్మ, సుజాత, రోశమ్మ, కార్మికుల పాల్గొన్నారు. నరసరావుపేటలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్, కార్యదర్శి ఎ.సాల్మన్, జీవరత్నం, జయరాజు, డి.యోహాను, మల్లయ్య పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి అంగన్‌వాడీల పోస్టు కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

యూనియన్ నగర అధ్యక్షులు చిన్న వెంకాయమ్మ, నాయకులు వేదవతి, సులోచన, మెర్సీ, సిఐటియు నాయకులు ఎ.నికల్సన్ పాల్గొన్నారు.

అంగన్వాడీల, నాయకులను దుర్భాషలాడిన వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అఖిలపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. తొలుత స్థానిక సమ్మె శిబిరంలో అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, రైతు సంఘం నాయకులు ఏపూరి గోపాల్‌రావు, బి.శివకుమారి, జనసేన నాయకులు ఎన్.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు షమీంఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, అట్లూరి విజయ్ కుమార్, ప్రముఖ న్యాయవాది సిహెచ్ఎన్ఎల్ మూర్తి, ఎంఐఎం నాయకులు మీరావలి, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు బుధవారం ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇవ్వడంలో భాగంగా బొల్లా బ్రహ్మానాయుడు ఇంటి వద్దకు వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించారని, ఎమ్మెల్యే రాగానే సమస్యలు విన్నవిస్తుండగా ఆయన అంగన్వాడిల పట్ల, సిఐటియు, ఎఐటియుసి నాయకుల పట్ల పరుష పదజాలంతో దూషణకు దిగారని విమర్శించారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు ప్రసన్న కుమారి పట్ల దురుసుగా వ్యవహరించడం, సిఐటియు నాయకులు కె.హనుమంత్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించడం, ఎమ్మెల్యే అనుచరులు దాడికి దిగటం, అడ్డువచ్చిన అంగన్వాడీలపైనా దాడి చేశారని మండిపడ్డారు. దాడిలో అంగన్వాడి కార్యకర్త ఎలిజిబెత్, ఆయా కరీమున్ని గాయపడ్డారని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పకుంటే అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయండి

జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రదర్శనలు దోహదపడతాయని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ అన్నారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో ఆక్స్‌ఫర్డ్ స్కూలులో సిబిఎస్‌ఈ విద్యార్థులు నిర్వహించిన స్కిల్ ఎక్స్‌పో-2023 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారిలో ఉన్న ప్రతిభ ఆధారంగా ఉన్నత చదువులకు తగిన కోర్సులను ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు వివిధ రకాల వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. వెబ్ టెక్నాలజీ, మొబైల్ రోబోటిక్స్, ఐటి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, పెయింటింగ్, డెకరేటింగ్, సోలార్ ఎనర్జి, గ్రాఫిక్ డిజైన్, ఇన్నోవేటివ్ బిజినెస్, ఫ్యాషన్ టెక్నాలజీ, డిజిటల్ ఫోటోగ్రఫీ నమూనాలను రూపొందించారు. వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేశారు. వీటిని చూసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరు అయ్యారు. ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల అధినేత ఫ్రాన్సిస్ రెడ్డి, డైరక్టర్లు విజయభాస్కరరెడ్డి, జోసఫ్, అరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎపిజిఇఎ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఎపిజిఇఎ) గుంటూరు జిల్లా క్యాలెండర్-2024ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎపిజిఇఎ నాయకులు, సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యాలెండర్‌లో ఉద్యోగులకు సాధారణ సెలవులు, ఐచ్ఛిక సెలవులు పొందుపరచి ఇవ్వడం జరిగింది ఇది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీ ముల్లా షాఖాదరి, సంయుక్త కార్యదర్శి కోటాసాహెబ్, రవి కుమార్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్. పద్మావతి, నగర అధ్యక్షులు నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి లీలాబాయి, వారాహి డెంటల్ కేర్ యాజమాన్యం పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

జిజిహెచ్‌లో గుండె ఆపరేషన్ విజయవంతం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుండె సమస్యలతో బాధ పడే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా గుండె ఆపరేషన్ లు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రిలో రోగి అంకమ్మ రావు గుండె ఆపరేషన్ విజయవంతంగా చేసి డిశ్చార్జి అవుతున్న సందర్భంగా ఆయన ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. ఆసుపత్రి కార్డియో దేరాపిసిక్ వైద్య బృందం మందపాడు గ్రామానికి చెందిన దేవరకొండ అంకమ్మ రావుకు గుండె ఆపరేషన్ విజయవంతంగా చేసారని చెప్పారు. డిసెంబర్ ఒకటో తేదీన మెడికొండూరు మండలం మందపాడు గ్రామానికి చెందిన అంకమ్మ రావు గుండె నొప్పి తో జిజిహెచ్‌కు వచ్చారు. గుండె వైద్య నిపుణులు రోగిని ఆసుపత్రి లో చేర్పించి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే సారధ్యం లో డాక్టర్ మోతిలాల్ ఒరా, డాక్టర్ కుప్పుస్వామి, డాక్టర్ ప్రమోద, డాక్టర్ యోగి సుందర రావు, మత్తు వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ పోలయ్య, డాక్టర్ రామరాజు బృందం ఈ నెల 19 వ తేదీన ఆపరేషన్ చేసారని, రోగి ఆరోగ్యం గా ఉండటం తో డిశ్చార్జి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఓటమి భయంతోనే టిడిపి విమర్శలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ హయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వంలో అమలు కాలేదని పేదలంతా వైసిపి వైపు ఉన్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు వెస్ట్ నియోజకవర్గం 18, 19, 28, 32, 49, 52, 34, 35 డివిజన్లకు సంబంధించి ముఖ్య నాయకులందరితో డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించారు. గుంటూరు కొరిటెపాడు ప్రధాన రహదారిలోని వైసిపి వెస్ట్ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఈ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధంగా గుర్తించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటిలో వెలుగులు నింపారని చెప్పారు. ఓటర్ల జాబితాలో అవతవకలు ఏవైనా ఉంటే గుర్తించాలని చెప్పారు. ఒకటో తేదీన అత్యంత వైభవంగా వెస్ట్ నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించుకుంటున్నామని, అంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

అథ్లెట్ మురళికృష్ణకు మేయర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

మురళికృష్ణను అభినందిస్తున్న మేయర్

పారా స్పోర్ట్స్‌లో ఉత్తమ ప్రతిభ చూపి గుంటూరు నగరానికి పేరు తేవాలని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. స్థానిక సంపత్‌నగర్‌కు చెందిన బి.వి.మురళీకష్ణ ఈ నెల 24న విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక పోటీలలో షార్ట్‌పుట్ , జావలిన్, డిస్కస్ త్రో పోటీలలో సిల్వర్ మెడల్స్ సాధించిన సందర్భంగా మేయర్ తన క్యాంపు కార్యాయంలో అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

రాంగోపాల్‌వర్మను బహిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దర్శకుడు రాంగోపాల్ వర్మను రాష్ట్ర బహిష్కరణ చేయాలని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. టిడిపి నేతలను కించపరుస్తూ వ్యూహం సినిమాను తీయడాన్ని ఖండిస్తూ గుంటూరులో ఆయన చిత్రపటాలను తగులబెట్టారు. రాంగోపాల్ వర్మ చిత్రపటానికి చెప్పుల దండవేసి అరండేల్ పెట్ టిడిపి కార్యాలయం నుండి లాడ్జి సెంటర్ వరకు ఊరేగించి రాంగోపాల్ వర్మ పోస్టర్లు దహనం చేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ వ్యూహం సినిమాతో సమాజంలో విద్వేషాలు రాజకీయ పార్టీల మధ్య గొడవలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. టిడిపి, జనసేన అధినాయకత్వంను కించపరిచే వ్యూహం చిత్రాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఒక సినిమా దర్శకుడుగా సమాజానికి ఉపయోగ పడే విధంగా సినిమాలు తెయలే గాని వ్యక్తిగత స్వలాభంకోసం వైసిపికి అనుకూలంగా ప్రధాన ప్రతిపక్షానికి వ్యతిరేకంగా తీయడం తగదన్నారు. నిరసనలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాస్ రావు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, అధికార ప్రతినిధి షేక్ షకూర్,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, కార్యదర్సులు మాచవరపు దాసు, గుంటూరు తూర్పు తెలుగుయువత ప్రధాన కార్యదర్శి మస్తాన్ రావ్ పాల్గొన్నారు.

ఒక్క రోజే రూ.68.70 లక్షలు పన్ను వసూళ్లు

ప్రజాశక్తి-గుంటూరు :వడ్డీ లేకుండా పన్ను చెల్లింపులకు సంబంధించి గురువారం ఒక్క రోజే రూ.68.70 లక్షలు వసూలు అయినట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత అర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీలేని ఆస్థి పన్ను చెల్లింపునకు మరో మూడు రోజులే గడువు ఉందన్నారు. క్యాష్ కౌంటర్లు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకూ ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. కావున ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించిన నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలోని పార్టీ జెండాను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి షేక్ సలీం ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం సలీం మాట్లాడుతూ భారత దేశ అభివద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుందన్నారు. 2024 ఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ : పొన్నూరు మండలం కసుక్రరు గ్రామంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ కాలేషా టీం జక్కా సంయుక్త నేతత్వంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఇంటిముందు పెట్టిన వాహనం దగ్ధం

ప్రజాశక్తి - నకరికల్లు : ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియ వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నకరికల్లు గ్రామంలోని ఎన్ ఎస్ పి కాలనీకి చెందిన చెందిన కె రాధాకృష్ణ ప్రతిరోజు లాగే ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని పెట్టి నిద్రకు ఉపక్రమించాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు బండికి నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడులో మద్యం అమ్ముతున్న మోహన్ రావు అలియాస్ సీమోను గురువారం అరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు పెదనందిపాడు ఎస్ ఐ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బిజెపి ధర్నా

ప్రజాశక్తి - తాడికొండ : రాష్ట్ర ప్రభుత్వం తీరుతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయని బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఈదర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తాడికొండ సబ్ స్టేషన్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక నాలుగు సంవత్స రాలలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, తక్షణం విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో కంతేటి బ్రహ్మయ్య, వనమా నరేంద్ర కుమార్, షేక్ బిలాల్ ఆరేకూటి చంద్రశేఖర్ రెడ్డి, చెరుకూరి తిరుపతిరావు, పాల్గొన్నారు.

కోస్టల్ బ్యాంక్ రజతోత్సవాలు

ప్రజాశక్తి-తాడేపల్లి :కోస్టల్ బ్యాంక్ ఉండవల్లి శాఖలో గురువారం ఆ బ్యాంకు రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగ దారుల సదస్సు నిర్వహించారు. బ్యాంకు ఎండి వేణుగోపాలరెడ్డి, జనరల్ మేనేజర్ రామన్ మాట్లాడుతూ కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు 1999లో ఏర్పడి ఖాతాదారుల మన్ననలతో పురోగమిస్తు ందని చెప్పారు. వివిధ రకాల డిపాజిట్లు ద్వారా కలిగే లాభాల గురించి వివరించారు. కళ్యాణమస్తు, వాహన, ఇంటి రుణాలు సకాలంలో అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ గుప్తా, వరకుమార్, హరిత, అజయ్, నాయక్, త్రినాథ్, నాగార్జున పాల్గొన్నారు.

సచివాలయాల సందర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లిలోని ఉండవల్లి సెంటర్, ఆర్‌సిఎం చర్చి వద్ద ఉన్న సచివాలయాలను వైసిపి నాయకులు గురువారం సందర్శించారు. కార్యక్రమంలో ఎంటి ఎంసి నగర అధ్యక్షులు డి.వేమా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, నాయకులు కళ్యాణ్, వెంకటారెడ్డి, సర్దార్, ఫ్రాన్సిస్, షబ్బీర్, దాసరి బుజ్జి, రఫీ పాల్గొన్నారు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 96/2023 ఇన్ ఐ.ఎ. 496/2019 ఇన్ ఓ.యస్.నెం. 16/2013

బిట్వీన్ :
Kolli Seetha Ramireddy (died)
Kolli Krishna Reddy and others
.... పిటీషనర్స్
ఎదిరి
Alla Venkata Subbamma (died) and others
.... రెస్పాండెంట్స్

To,
R15 : Annapareddy Sivamma, W/o Late Appi Reddy, Namburu Village, Mangalagiri Mandal.
R16 : Annapareddy Nagavardhani, W/o Suryanarayana Reddy, Nutakki Village, Mangalagiri Mandal.

పై నెంబరు పిటీషనర్స్ మీపై సదరు కోర్టులో I.A. 96/2023 పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 23-1-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 23-01-2024

శ్రీ చందు వెంకటేశ్వరరావు,
పిటీషనర్స్/వాది తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 94408 52446

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
ఓ.ఎస్.240/2022

1) షేక్ హుస్సేన్ భీ, 2) షేక్ మస్తాన్ వలి,
3) షేక్ అరీఫా, 4) షేక్ నశీరా .... వాదులు
మరియు
1) షేక్ జిలాని, 2) షేక్ దరియాబి,
3) షేక్ రహిమూన్, 4) షేక్ షంషీర్ సందాని
.... ప్రతివాదులు

To,
D2) షేక్ దరియాబి W/o ఖాజా రహీం తున్నిసా,
D3) షేక్ రహిమూన్ D/o ఖాజా రహీం తున్నిసా,
D4) షేక్ షంషీర్ సందాని S/o ఖాజా రహీం తున్నిసా.
అందరూ D.No:21-A, జెండాచెట్టువీధి, జి.ముప్పాళ్ల గ్రామం మరియు మండలం, పల్నాడు జిల్లా.

పై నెం.దావాలో వాదులు మీపైన దావా షెడ్యూల్ ఆస్తులు బాగా పంపిణీ కొరకు దాఖలు చేసి మీకు దావా నోటీసులు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పంపినను మీరు దావా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది.11-01-2024 న ఉదయం 10:30కు మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పి. పాండురంగారావు,
వారి తరపు న్యాయవాది, చిలకలూరిపేట.

SIDDHARTHA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

(Affiliated to Acharya Nagarjuna University, Approved by PCI)

Jonnalagadda, Narasaraopet-522 601 Palnadu Dist.,
Ph 8977023025,8977023026,8977023027

ADMISSION NOTIFICATION FOR CATAGORY-B & SPOT ADMISSIONS
For 1st B.PHARM & 1st PHARM.D 2023-24

Applications are invited from eligible candidates for the academic year 2023-24 under CAT-B & SPOT admissions into the 1st B.Pharm & 1st Pharm.D course.

Sl.No	Courses Offered	No of SPOT admissions	No of CAT-B admissions
1	B.Pharm	11	30
2	Pharm.D	07	9

Eligible candidates can submit their relevant certificates along with prescribed tuition fee in college office in person between 10 a.m to 4 p.m. on any working day on or before 30/12/2023, with fine. Selection of candidates will be made as per the guidelines of Convener, APEAPCET-2023.

Chennupati Satyanarayana
Secretary and Correspondent

నోటీసు

క్రాప్‌నోసిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారు వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు జారీచేసిన ఉత్తరువు తేది. 24-10-2015 ప్రకారం ఈ క్రింది 100% నీటిలో కరిగే మిశ్రమ ఎరువులను మీ ముందుకు తీసుకురావాలని కోరుకుంటున్నారు.

ఈ ఎరువులు కర్నాటకలో తయారు చేయబడతాయి. మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో మార్కెటింగ్ చేయబడతాయి. ఈ క్రింది ఎరువులు ఎరువుల నియంత్రణ క్రమం 1985 నోటిఫికేషన్ నెంబరు S.O. 4120 (E) తేది. 30-12-2017 ప్రకారం ఉంటాయి.

No	Brand	AI CONTENT
1.	NPK (19:19:19)	CROPTHETICS NARCOSS
2.	NPK (13:40:13)	CROPMASTER NPK
3.	NPK (20:20:20)	CROPTHETICS Norus
4.	NPK 0:28:28	CROPPHORUS 0:28:28
5.	Potassium Nitrate (13-0-45)	CROPMASTER NPK 13-0-45
6.	Mono-Potassium Phosphate (0-52-34)	CROPTHETICS Z MONO

Manufactured & Marketed by : Cropnosys India Pvt. Ltd. 9th Floor, Arliga NorthStar, Opposite Police Station (Beside RMZ Galleria Mall), Yehlahanka, Bangalore 560064. Karnataka.

సిఎంకు ఉత్తరం.. ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

కనీస వేతనం, సిఎం హామీ ప్రకారం జీతాల పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 17వ రోజుకు చేరింది. అంగన్వాడీలు సామూహికంగా పోస్టుకార్డులను సిఎంకు పంపించారు. అంగన్వాడీలపై వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను అంగన్వాడీలు తీవ్రంగా ఖండించారు. వ్యాఖ్యలకు బహుముఖ రూపాల్లో నిరసన తెలిపారు.

నరసరావుపేట

సత్తెనపల్లి

పిడుగురాళ్ల

క్రోసూరు

అమరావతి

పెదకూరపాడు


మాచర్ల

యడ్లపాడు

చిలకలూరిపేట

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం గాంధీ పార్క్ వద్దగల సమ్మె శిబిరం నుండి తపాలా కార్యాలయం వరకు అంగన్వాడీలు భారీర్యాలలీ చేశారు. సిఐటియు రొంపిచర్ల మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. అంగన్వాడీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, నాయకులు బి.నిర్మల, బి.సాయి కుమారి, డి.మాధవి, కవిత, విజయలక్ష్మి, లుదియమ్మ, ఎఐటియుసి నాయకులు హెల్డా ఫ్లారిన్స్, శోభారాణి, రాజ కుమారి, హసీనా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక తాలూకా సెంటర్లో సమ్మె శిబిరం కొనసాగింది. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు. సమ్మె శిబిరాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ, సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జె.రాజ్‌కుమార్ సందర్శించి మద్దతు తెలిపారు. యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత మాట్లాడారు. కార్యదర్శి ఎం.అహల్య, సెక్టార్ లీడర్లు భవాని, ధనలక్ష్మి, చాముండేశ్వరి, పద్మ, జ్యోతి, అంజలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేశారు. నాయకులు లీలా, రాధా, ఉమా, సుభాషిణి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి సూరిబాబు, అగన్వాడీలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. నాయకులు షేక్ రఫీ, ఎం.సుబ్రహ్మణ్యం, నాగుల్ మీరా, సయ్యద్ మోదిన్‌వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఎన్ఆర్‌టి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ అంగన్వాడీలు రాలీ చేశారు. పోస్టు కార్డులు చూపుతూ ఒంటికాలిపై నిలిచి నిరసన తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలను అంగన్వాడీలు తీవ్రంగా ఖండించారు. వీరికి విశ్రాంత ఎక్సైజ్ సిఐ గోరంట్ల నారాయణస్వామి మద్దతు తెలపడంతోపాటు రూ.5 వేల విరాళం అందించారు. జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, షేక్ సుభాని సంఘీభావం ప్రకటించారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

తమకు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు బహిరంగ క్షమాపణ చెప్పాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. సిఎంకు ఉత్తరాలు రాసి వాటిని పట్టుకుని ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. నాయకులు పరిమళ, అరుణ, పద్మ, రజిని, సుస్మిత, కోటేశ్వరమ్మ, కోమలి, లక్ష్మీ తిరుపతమ్మ పాల్గొన్నారు. సిఐటియు నాయకలు టి.కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, రైతు సంఘం నాయకులు ఎన్.కాళిదాసు సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి - క్రోసూరు

సమ్మె శిబిరాన్ని కౌలు రైతు సంఘం నాయకులు టి.హనుమంతరావు సందర్శించి మాట్లాడారు. బొల్లా బ్రహ్మనాయుడు వ్యాఖ్యలను ఖండిస్తూ అంగన్వాడీలు నల్ల రిబ్బన్లు కట్టుకుని మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సమ్మె శిబిరంలో అంగన్వాడీలు సిఎంకు ఉత్తరాలు రాశారు. వినుకొండ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తూ బంగ్లా సెంటర్‌లో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన వీధి రౌడీలా ప్రవర్తించారని సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మండిపడ్డారు. నాయకులు బి.నాగేశ్వరరావు, శాంతమణి, షేక్ హజర, బుజ్జి, కవిత, శివరంజని, వెంకటరమణ, లక్ష్మి, జయశ్రీ, శాంతి కుమారి, సరస్వతి, గంగాభవాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

అంగన్‌వాడీల సమస్యలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసునని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మాచర్ల పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనుకు అంగన్వాడీలు వినతిపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా సమ్మె శిబిరం నుండి పోస్టుల కార్డులను అంగన్వాడీలు సిఎంకు పంపించారు. గురువారం సమ్మె శిబిరాన్ని యూనియన్ నాయకురాలు ఉషారాణి ప్రారంభించి మాట్లాడారు. ఇందిరా, పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మీ, రుక్మిణి, జయలక్ష్మీ, శివపార్వతీ, లీలావతి, యుటిఎఫ్ నాయకులు జెవికెఎస్ ప్రసాద్, ఎ.నాసర్‌రెడ్డి, నజీర్, యువి రావు, బాలాజీనాయక్, పి.రామారావు, సిఐటియు నాయకులు బి.మహేష్ సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో సిఎంకు కార్డులు రాసి ప్రదర్శించారు.

సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటం

మూడో రోజుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె - పలు సంఘాల సంఘీభావం

సత్తెనపల్లి

పిడుగురాళ్ల

మాచర్ల

దాచేపల్లి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు వి.చంద్రకళ స్పష్టం చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరానికి సిఐటియు మండల అధ్యక్షులు పి.మహేష్ అధ్యక్షత వహించగా శిబిరాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ సందర్శించి మద్దతు తెలిపారు. న్యాయమైన సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటామన్నారు. ఆయనవెంట మున్సిపల్ మాజీ చైర్మన్ వై.రామస్వామి, నాయకులు ఎ.నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు, పి.ఆంజనేయులు, టి.అంబికా, టి.మేరీ గ్రేస్ ఉన్నారు. చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.వీరబ్రహ్మం, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్ సమ్మెకు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ఏడుకొట్ల సెంటర్‌లో సమ్మె శిబిరంలో కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఆప్కాస్ సంస్థను వెంటనే రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. కార్మికుల సేవలను గతంలో పొగిడిన జగన్‌మోహన్‌రెడ్డి హామీల అమలును మాత్రం విస్మరించారని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, కార్మికులు కె.సీతారామయ్య, ఎం.ప్రతాప్, జి.నాగేశ్వరరావు, కొండలు, మార్తమ్మ, లక్ష్మి, సుజాత, పార్వతి, ఆర్.శ్రీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

స్థానిక లైబ్రరీ సెంటర్లో సమ్మె శిబిరంలో సిఐటియు నాయకులు టి.శ్రీనివాసరావు మాట్లాడారు. కార్మికులు సామ్యేలు, కె.వెంకటేష్, ఇ.గోపి, ముత్యాలు, మరియమ్మ, సైదమ్మ, పుల్లమ్మ, ఏబు, సైదులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దూషణ అమానుషం

ప్రజాశక్తి - వినుకొండ : అంగన్వాడీలను, యూనియన్ నాయకులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దూషించడం అమానుషమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. పోలీసులతోపాటు అధికారపార్టీ అనుచరులతో దాడులు చేయిండం సిగ్గుమాలిన చర్యని పేర్కొన్నారు. మూడు గంటలసేపు రోడ్డు మీద నిరీక్షించిన వారి సమస్యలను వినడానికి బదులు రోత మాటలు మాట్లాడటం ఆయనకే చెల్లిందని, ఎమ్మెల్యేతోపాటు వైసిపి నాయకులపై పోలీసులు కేసు నమోదు చేయాలని పెట్టాలనీ డిమాండ్ చేశారు. వారికి తక్షణమే ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలని కోరారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో సమ్మె శిబిరం కొనసాగుతోంది. గురువారం శిబిరాన్ని యూనియన్ నాయకులు రమణ ప్రారంభించి మాట్లాడారు. అనసూయ, బి.చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, డి.రమణ, ఇసాకు, ఆంజమ్మ, మల్లమ్మ, సుబ్బారావు, డి.వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు బి.మహేష్ పాల్గొన్నారు.

పోస్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వానికి వినతి

తాడేపల్లి సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఆంధ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-తాడేపల్లి:రాష్ట్రమంతా పర్యటించాను... అన్ని వర్గాల సమస్యలు తెలిశాయి.. నేను విన్నాను నేను ఉన్నాను అని నాడు హామీ ఇచ్చావు.. నేడు మా అంగన్‌వాడీల సమస్యల గోడు వినవయ్యా జగనన్న అంటూ కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి సిఎంకు విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న అంగన్‌వాడీ దీక్షలకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న చాకిరీకి ఎంత జీతమిచ్చినా సరిపోదని చెప్పిన సిఎం నేడు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే అన్ని సంఘాలను కలుపుకుని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఎంకు అంగన్‌వాడీలు తమ సమస్యలు వివరిస్తూ పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి కార్యదర్శి వేముల దుర్గారావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : పెదకాకాని సెంటర్‌లో అంగన్వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పెద్దకాకాని సెంటర్ నుండి వెనిగండ్ల పొలిమేర సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

మంగళగిరిలో

ఫిరంగిపురంలో జెసిని అంగన్వాడీల వినతి

ప్రతిపాడులో

తాడికొండలో

తెనాలిలో

తుళ్లూరులో

ప్రజాశక్తి - మేడికొండూరు : మేడికొండూరు అంగన్వాడీ సమ్మె శిబిరంలో ప్రభుత్వానికి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉత్తరాలు ప్రభుత్వానికి పంపించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొట్ల రామకృష్ణ ప్రసంగించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు సమ్మె శిబిరంలో అంగన్వాడీలు పోస్టు కార్డుల ద్వారా ప్రభుత్వానికి సమస్య పరిష్కరించాలని కోరారు. యూనియన్ మండల అధ్యక్షురాలు శివపార్వతి కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో శిబిరం లో అంగన్వాడీలు చెమ్మచెక్కలాడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు సమ్మె శిబిరంలో అంగన్వాడీలు నగరాజకుమారి, కుసుమ, వజన తదితరులు పోస్టు కార్డుల ద్వార ముఖ్యమంత్రికి నిరసన తెలిపారు.

ప్రజాశక్తి - తాడికొండ:తాడికొండ సమ్మె శిబిరంలో పోస్టు కార్డుల ద్వార ప్రభుత్వానికి వినతి పంపించారు. సమ్మెకు సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావ, వీఆర్‌పి సామ్యూల్ జాన్ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక విఎస్ఆర్ కళాశాల ఎదురుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో సిఐటియు, సిపిఎం పార్టీలు తమ పూర్తి మద్దతును తెలిపారు. పలుశాఖల రిటైర్డ్ సంఘాల ప్రతినిధులు అంగన్వాడీలకు విరాళాలు అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, పిఎన్ఎం నాయకులు ఎన్ రాజ్య లక్ష్మి, ఐద్వా నాయకులు వై ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - కొల్లిపర:కొల్లిపర సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉత్తరాల రూపంలో కార్డులు పంపి నిరసన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం :పిరంగిపురంలో సమ్మె శిబిరం అంగన్వాడీలు ప్రభుత్వానికి ఉత్తరాలు రాశారు. అనంతరం మండల కేంద్రానికి వచ్చిన జెసి రాజకుమారికి సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ అర్జీ అందజేశారు.

ప్రజాశక్తి - తుళ్లూరు: ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ గురువారం రాజధాని ప్రాంతం తుళ్లూరులోని సమ్మె శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు.ప్రభుత్వం పట్టుదలకు పోవద్దని,సమ్మె ను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు,ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శి స్వర్ణలత,కరిమూన్ ప్రభుత్వాన్ని కోరారు

ప్రజాశక్తి - మంగళగిరి :మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని పోస్ట్ కార్డు ద్వారా తెలియజేశారు. ఈ మేరకు పోస్ట్ కార్డులను మూకుమ్మడిగా మంగళగిరి పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో అందజేశారు.

దుగ్గిరాలలో

కొల్లిపరలో

మేడికొండూరులో

పెదకాకానిలో

పొన్నూరులో

ప్రజాశక్తి దుగ్గిరాల : తమ సమస్యలు సత్వరంగా పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు ముఖ్యమంత్రికి సామూహికంగా ఉత్తరాలు రాసే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీలు సౌందర్య అనురాధ సిఐటియు నాయకుల జెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలు పెట్టుకుని మున్సిపల్ కార్మికుల నిరసన

తాడేపల్లిలో నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బూరుగ వెంకటేశ్వర్లు కోరారు. తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం సమీపంలో మున్సిపల్ కార్మికులు ఆందోళన ఉధృతం చేశారు. నూటికి నూరు శాతం కార్మికులు సమ్మెలో పాల్గొని తమ ఆందోళన కొనసాగించారు. చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల దుర్గారావు, కొట్టె కరుణాకరరావు, కె.వెంగమ్మ, వేణు, మరియదాసు, ఎం.డేవిడ్‌రాజు, విజయబాబు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ఃగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదని రాజధాని ప్రాంతమున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.రవి, ఎంటిఎంసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య అన్నారు. సమ్మెలో భాగంగా ఎర్రబాలెంలో పారిశుధ్య కార్మికులు బుధవారం చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి, చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేయకుండా సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేయటం, మున్సిపల్ కార్మికులను పని నుండి తొలగిస్తామంటూ బెదిరింపులకు దిగటం మానుకోవాలని కోరారు. నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందంటూ ఎదురుచూసి, చూసి గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు దిగవలసి వచ్చిందని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎంటిఎంసి ప్రజలు సంఘీభావం తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏంటీఎంసీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు 26 వేల రూపాయలు వేతనం చెల్లించాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ఎవరు ప్రయత్నించిన అడ్డుకునేందుకు కార్మికులందరూ సిద్ధం కావాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు తెలుగుదేశం నాయకులు కర్నాటి సత్యనారాయణ, సిపిఎం ఎర్రబాలెం కార్యదర్శి అత్తలూరి వీర వెంకయ్య మాజీ సైనికుడు, జి.రత్నబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగయ్య, టి.బాబు, ఒ.రామా రావు, టి.ఆదిలక్ష్మి, కె.కోటేశ్వరి, ఎం.పార్వతి, జి.మేరీ, సుజాత ఉయ్యాల ఏడుకొండలు, కుంభ గోపి పాల్గొన్నారు.

మంగళగిరిలో

ఎర్రబాలెంలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని కాజా గ్రామంలో పారిశుధ్య కార్మికులు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం విధులు బహిష్కరించి దీక్షలు చేపట్టారు. మోకాళ్ళ పై వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్ష శిబిరాన్ని సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య సందర్శించి మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నేతలు బి. కోటేశ్వరి, మాధవ రెడ్డి, సత్యమారెడ్డి, రామయ్య, డి. శ్రీనివాసరావు, నాగేంద్ర బాబు, బుజ్జీ, వెంకట్, క్రాంతి, రమణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి

మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడో రోజు చేరింది. పురపాలక సంఘ కార్యాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసుకున్న సమ్మె శిబిరంలో కార్మికులు చెవిలో పూలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలన్నారు. పురపాలక సంఘంలో ఈఎస్ఐ ప్యానల్ క్రింద 3200 మంది కార్మికులు ఉన్నారని, మున్సిపల్ కార్మికులతో పాటు కుమార్ పంప్స్, డాల్మిల్స్, షాపింగ్ కాంప్లెక్స్, హాస్పిటల్స్ తదితర ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులు తదితర సంస్థల పని చేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి దాదాపుగా 12వేల మంది ఉన్నారని, వారికి వైద్య సేవలు అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీ అందుబాటులోకి తేవాలన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ వలీ మాట్లాడుతూ కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం తక్షణం చర్చలు జరిపి సమ్మె నివారించాల్సిన బాధ్యత ఉందని, ఇది ప్రజలు ఆరోగ్యాలతో ముడిపడిన సమస్యగా ప్రభుత్వం గుర్తించాలన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులందరికీ వేతనాలు పెంచాలని, 62 సంవత్సరాల కి రిటైర్ అవుతున్న కార్మికులందరికీ గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కనీస పెన్షన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తెనాలిలో

ప్రజాశక్తి - మంగళగిరి

మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె జరుగుతుంది. మూడవ రోజు అయిన గురువారం మంగళగిరిలో ఏర్పాటైన సమ్మె శిబిరంలో మున్సిపల్ కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చేంగాయ్య, ఎం రవి, రైతు సంఘం నాయకులు ఏం పకీరయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు తెలియజేశారు.

క్రీడా పోటీలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

క్రీడాకారుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న తెలిపారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి శరభయ్య హైస్కూల్ క్రీడా మైదానంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆయన గురువారం పరిశీలించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. క్రికెట్ ఆడి క్రీడాకారులు, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఆర్డీఓ బిఎల్ఎన్ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ కె.షమీ తహశీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

వైసిపిలో మిగిలితే జగన్ ఒక్కరే : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కొద్దిరోజుల పరిణామాలను గమనిస్తుంటే వైసిపిలో చివరికి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే మిగిలేలా ఉన్నారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరీపురంలోని తన నివాసంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ విపరీత పోకడలు ప్రజలే కాంకుడా సొంతపార్టీ నేతలూ భరించలేని స్థితికి చేరారని అన్నారు. అధికారంలోకి వచ్చాక అందర్నీ కీలుబొమ్మలుగా ఆడించి ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాల్ని ఎమ్మెల్యేల మీదకు నెట్టి తప్పించుకోవాలని చూడడం జగన్‌కే చెల్లిందన్నారు. ఎన్నికల హామీల అమలుపై జగన్ ఆత్మస్తుతి, పరనిందకు పాల్పడుతున్నారని విమర్శించారు.

కందిలో తెగుళ్లు..

ప్రజాశక్తి - చిలకలూరిపేట : కందిసాగులో యాజమాన్య పద్ధతులపై మండలంలోని మురికిపూడిలో జిల్లా వనరుల శాఖ డిడిఎ ఎం.శివకుమారి, నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ, మండల వ్యవసాయ శాఖాధికారి టి.శ్రీలత గురువారం అవగాహన కల్పించారు. కందిపైరులో కాయ, ఈగ, ఆకు చుట్టూ పురుగులు ఆశిస్తున్నాయని, నివారణకు ప్రోనోపాస్‌ను ఒక ఎకరాకు 400 మిల్లీలీటర్లను పది పదిహేను రోజులకు ఒకసారి పిచికారీ చేయాలని, లేదా థాయక్లోప్రైడ్ 140 మిల్లీ లీటర్లను ఒక ఎకరాకు పిచికారీ చేయాలని చెప్పారు. కాయ ఆకు చుట్టు పురుగులు చిన్న సన్న పురుగులను మొదట్లోనే గుర్తించి నివారణకు వేప సంబంధిత మందులు వాడాలన్నారు. మొక్కలల్లో కుళ్ళు కనిపిస్తే క్లోరాత్రనిప్రాల్ (కొరోజైన్)ను ఒక ఎకరాకు 60 మిల్లీలీటర్లు లేదా ప్లబేడి అమిడ్ 40 మీల్లీలీటర్లు లేదా స్పైనోషాడ్ 60 మిల్లీలీటర్లను ఒక ఎకరాకు 10-15 రోజులకొకసారి పిచిచారీ చేయాలన్నారు. ఆర్‌బికెల ద్వారా కందిపంటను రూ.7 వేల మద్దతు ధరకు కొంటారని, నాణ్యతా ప్రమాణాలతో పంటను రైతులు తీసుకెళ్లాలని సూచించారు. రైతులంతా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కన్నెగండ్లలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు : రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ భార్య మాధవిలత అన్నారు. మండలంలోని కన్నెగండ్లలో గురువారం 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' ప్రచారం నిర్వహించారు. నాయకులు ఎ.రమేష్, బి.రామ్‌గోపాల్‌రావు, బి.ఆంజనేయులు, వి.అప్పారావు పాల్గొన్నారు.

మా ఆవేదనను పట్టించుకోండి..

కలెక్టరేట్ ఎదుట విఆర్ఎల ధర్నా - కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి పల్నాడు జిల్లా

రెటబన్యూ విభాగంలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి ఉండి, వారి భూమి సమస్యల పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న తమ ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోవాలని గ్రామ రెవెన్యూ సహాయకు (విఆర్ఎ)లు కోరారు. కనీస వేతనాలు అమలు, ఇతర అంశాలపై గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టర్ వద్ద గురువారం ధర్నా చేసి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అనంతరాజు అధ్యక్షత వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు జి.మల్లేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మాదిరి వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపచేయాలని, ఖాళీగా ఉన్న విఆర్ఓ పోస్టుల్లో అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ 26 వేలు వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన రూ.500 డిఎ, 2018 నుండి వేతనంతో కూడిన డిఏ గా తక్షణమే కొనసాగించాలని, రికవరీ చేసిన అమౌంట్‌ని వీఆర్వోలు ఖాతాలకు జమ చేయాలని కోరారు. విఆర్ఎలకు ఇప్పుడిస్తున్న రూ.10 వేలతో కుటుంబ పోషణ ఎలా అని ప్రశ్నించారు. 2017 మార్చి 24న ప్రతిపక్ష నేత హోదాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీఆర్ఏల సమ్మె శిబిరం వద్దకు వచ్చి అధికారంలోకి రాగానే వీఆర్ఏల సమస్యలు పరిశీలిస్తామని హామీ ఇచ్చినా ఒక్క సమస్యనూ పరిక్షరించలేదని మండిపడ్డారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ నామినీలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా వర్తింపచేయాలని, రీసర్వే లో వీఆర్ఏలు సొంత గ్రామంలోనే పని చేయించాలని డిమాండ్ చేశారు. అదనపు పనులు చేయిస్తూ సర్వీసు రూల్స్ వ్యతిరేకంగా విధులు చేయించడం శ్రమ దోపిడీ చేయడం నైట్ వాచ్మెన్ అటెండర్ పోస్టులు చేయించడం మానుకోవాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. ధర్నాలో నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు, సంజీవరావు, సుబ్బారావు, పొలేసు, వెంకటరత్నం, ఆనంద్ పాల్గొన్నారు.

తాడేపల్లి ఆఫీస్ నుండి ఫోన్ వచ్చింది.. వెళ్తున్నా..

- వైసిపి శ్రేణులతో సమావేశంలో ఉండగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి ఫోన్..
- గురజాల నుండి పోటీ చేస్తానని మరోసారి ప్రకటన

ప్రజాశక్తి - దాచేపల్లి

గురజాల నియోజకవర్గం టిక్కెట్ అంశంలో వైసిపిలో నెలకొన్న పోటీ ముదురుతోంది. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని కాదని వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ సిఎంగా జగన్ కావాలని కోరుతూ తాను వైసిపి ఆవిర్భవించిన తొలినాళ్లలోనే పాదయాత్ర చేశానని, రెండుసార్లు ఎమ్మెల్యే అయిన తనకు వైసిపి అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీతో సరిపెట్టారని అన్నారు. అయితే రానున్న ఎన్నికల్లో అధిష్టాన అంగీకరిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పారు. అయితే సమావేశం మధ్యలో ఉండంగానే ఆయనకు ఫోన్ రావడంతో సమావేశాన్ని ముగించి తాడేపల్లికి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. తాడేపల్లి కార్యాలయం నుండి తనకు ఫోన్ వచ్చిందని, వెళ్తున్నానని మైకులో ప్రకటించి మరీ వెళ్లారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక పంచాయితీరాజ్ అతిథి గృహంలో పల్నాడు జిల్లా బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశాని హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యం పెరిగి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదన్నారు. గ్రామంలో ఎన్ని కులాలుంటే అన్ని కులాలకు సర్పంచ్ పదవి ఏడాదికొకరు చొప్పున కేటాయిస్తున్నారని, బడుగు, బలహీన వర్గాల నుండి నాయకులు ఎదిగేందుకు ఇది పెద్ద అవరోధంగా మారిందని అన్నారు. రాజకీయ పార్టీలు ఒక వ్యూహం ప్రకారం అట్టడుగు వర్గాలను ఎదగకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మదార్‌సాహెబ్, జి.వెంకటేశ్వర్లు, జి.రామక్రిష్ణారావు, అబ్రహం లింకన్, జె.వెంకటేష్ పాల్గొన్నారు.

బహుమతులిస్తున్న ఎస్‌బిఐ మేనేజర్

జై భారత్ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి - క్రోసూరు

అవినీతి నిర్మూలన, ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర అంశంపై భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో జైభారత్ స్కూల్‌లో విద్యార్థులకు గురువారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మొదటి మూడు బహుమతులను బి.భవిత, హర్షిత, రమ్యశ్రీ గెలుచుకోగా నాగసాయి, ప్రణతి కన్సోలేషన్ బహుమతులకు ఎంపికయ్యారు. వీరికి బహుమతులను మేనేజర్ గిరిబాబు ప్రదానం చేశారు. తొలుత ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు మేనేజర్ వివరించారు. విజేతలను స్కూల్ డైరెక్టర్ టి.జైనేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

మెగా డీఎస్సీ కోసం ఎమ్మెల్సీకి వినతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ శుభాని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మల్లికార్జున్, నవీన్ పాల్గొన్నారు.

పథకాలు రద్దు చేసి మోసం

- దారి మళ్లించిన నిధులను జమ చేయాలి
- కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమకు గతంలో మాదిరి బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులు డిమాండ్ చేశారు. రూపాయి రూపాయి కూడగట్టి సంక్షేమ నిధి ఏర్పాటు చేసుకుంటే ఆ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించడం సరికాదన్నారు. ఈ మేరకు భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయవద్దని 1214 మెమో జారీ చేశారన్నారు. భవనిర్మాణ కార్మికులకు ఏదైనా ప్రమాదంలో లేదా వయోభారంతో చనిపోయిన బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నుంచి రూ.2-5 లక్షల వరకు చెల్లించేవారని, ప్రసవించిన భవన నిర్మాణ కార్మికురాలికి కార్మికుని కుమార్తెకు రూ.20 వేలు బోర్డు ద్వారా చెల్లించేవారని, మహిళా కార్మికులు వివాహం చేసుకున్న కార్మికుని కుమార్తెకు వివాహం చేసినా రూ.20 వేలు కానుకగా వచ్చేవని వివరించారు. వైసిపి పాలనలో ఇవేమీ రావడం లేదన్నారు. సంక్షేమ పథకాలకు ఇచ్చే నిధులను రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులేనని, ఈ నిధులను భవన నిర్మాణదారులు సివిల్ వర్క్ చేసే కాంట్రాక్టర్లు చెల్లించిన కార్మిక సంక్షేమ నిధికి జమ చేసిన డబ్బులని తెలిపారు. కార్మికుల సొమ్మును భవన నిర్మాణ బోర్డుకు జమ చేసి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ బీమా ద్వారా ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.5 లక్షలు ఇస్తున్నారని, అయితే కుటుంబ పెద్దకే వర్తిస్తోందని, భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకుంటే వారి కుటుంబ పెద్ద అయినా కాకపోయినా కుటుంబ సభ్యుడైన సంక్షేమ నిధి ద్వారా రూ.5 లక్షలు అందించే వారని తెలిపారు. సహజ మరణం పాలైన కార్మికులకు రూ.2 లక్షలు, రూ.20 వేలు మట్టి ఖర్చులు గతంలో వచ్చేవని చెప్పారు. నవరత్నాలలో భాగంగా పెళ్లి కానుకకు అర్హత సాధించాలంటే పెళ్లి కుమార్తె 10 తరగతి పాసై ఉండాలని బిల్డింగ్ వర్క్ వెల్ఫేర్ ద్వారా ఇచ్చిన పెళ్లి కానుకకు చదువు కొలమానం లేదని 18 ఏళ్లు నిండితే ఇచ్చేవారని తెలిపారు. వీటన్నింటినీ రద్దు చేయడం ద్వారా కార్మికులను సిఎం మోసం చేశారని మండిపడ్డారు. ఆ పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశ్వారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎ.ఆంజనేయులు, బి.కొండలు, కె.సురేష్, సాయి, పి.శ్రీను, శివ, సాయి పాల్గొన్నారు.

కొత్త భూహక్కు చట్టం రద్దు కోసం కలెక్టర్‌కు వినతి

జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా కోర్టు న్యాయవాదులు కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం దీక్షలో న్యాయవాదులు పి.స్వాతి, పి.శేషసాయిరాము, సిహెచ్.వెంకటరావు, పి.రాజేష్‌లింగం కూర్చున్నారు. వీరికి సంఘీభావంగా న్యాయవాదులు పెద్దసంఖ్యలో దీక్షా శిబిరానికి హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం దీక్షా శిబిరం నుండి కలెక్టరేట్ వరకూ ప్రదర్శనగా వెళ్లి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవికె సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని, ఈ చట్టం అనేక దుష్పరిణామాలకు దారితీస్తుందని వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు నీలం రామ్మోహనరావు, చిగురుపాటి రవీంద్రబాబు, కొల్లి శంకరరావు, జె.నరసింహారావు, పి.రాజారావు, ఎస్.సత్యనారాయణ, జి.శ్రీను, జిలాని, కుమారి నంద, పాములు, బ్రహ్మేశ్వరరావు, శాంతకుమార్, బార్‌కౌన్సిల్ సభ్యులు ఎస్.బ్రహ్మానందరెడ్డి, బార్ అసోసియేషన్ ట్రెజరర్ జి.విజయరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రబీలో అపరాలు సాగు శ్రేయస్కరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఈ ఏడాది రబీ సీజన్‌లో పండించే పంట పొలాలకు కృష్ణా పశ్చిమ డెల్టా లో సాగు నీరు సరఫరా ఉండదని తెనాలి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ ఉషారాణి గురువారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. అపరాల పంటలైన మినుము, పెసర తరహా పప్పు ధాన్యాల పంటలుసాగు శ్రేయస్కరమని రైతులకు తెలియజేసారు. నీటి పారుదల అవసరమైన జొన్న, మొక్కజొన్న పంటలు సాగుకు నీటిని విడుదల చేయడం సాధ్యం కాదన్నారు. ఆసమయంలో బోర్లలో నీటి నిల్వలు తగ్గే అవకాశం కూడా ఉందని అన్నారు. రబీ సీజనులో పండించే పంటసాగులో వ్యవసాయ అధికారులు సూచించిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.

సిరిపురంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని సిరిపురం గ్రామంలో రైతు సాధికార సంస్థ, సెర్ప్ యాజమాన్య ఒప్పందంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేసే మహిళ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం జి . విజయ భారతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలతో మంచి ఆరోగ్యం దరి చేరుతుంది అన్నారు. క్షేత్రస్థాయి ప్రకృతి వ్యవసాయ సాగు పంటలలో ఏటీఎం మోడల్ పంట, ఉత్పత్తుల గురించి స్థానిక మండల సమాఖ్య ఓబీలను నేత్రస్థాయిలో సమావేశపరిచి అవగాహన కల్పించారు. గ్రామంలోని మిరప పంట ఏటీఎం మోడల్స్ పంటలపై సభ్యులకు ,మహిళా రైతులకు వివరించారు. కార్యక్రమంలో సిసి వి.మల్లేశ్వరరావు, సిహెచ్. కరుణమ్మ, షేక్. కరిముల్ల, ఎంఎస్ఒబి, విఒఎలు, మహిళా రైతులు పాల్గొన్నారు.

నేడు మామిళ్లపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తదితరులు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : పొన్నూరు మండలం లోని మామిళ్లపల్లి గ్రామంలోని ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ ను, మరియు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో శుక్రవరం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డా.మన్ సుఖ్ మాండవియా పాల్గొంటున్నారు.ఈ క్రమంలో గురువారం రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. మామిళ్లపల్లి గ్రామంలోని ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్, వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను పరిశీలించారు. హెల్త్ క్లినిక్ వద్ద అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఇంజనీర్ అధికారులకు తెలిపారు. అనంతరం సమీపంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు అవుతున్న సభ స్థలిని, ఎగ్జిబిషన్ గ్యాలరీలను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి వర్యులు జిల్లాకు పర్యటిస్తున్నందున వారి పర్యటన విజయవంతం అయ్యేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తెనాలి సబ్-కలెక్టర్ ప్రకార్ జైన్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ మోహన్‌రావు, పొన్నూరు తహశీల్దార్ శ్రీకాంత, హార్టికల్చర్ జె.డి రవీంద్ర బాబు, జిల్లా పంచాయతీ అధికారిణి కుసుమ శ్రీదేవి, వ్యవసాయ శాఖ జె.డి నున్న వెంకటేశ్వర్లు, డి. ఎం.అండ్. హెచ్.ఓ శ్రావణ్ బాబు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఎంఎస్పీ నూతన అధ్యక్షులు 'మురికిపూడి'

ప్రజాశక్తి చేబ్రోలు

గుంటూరు జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన అధ్యక్షునిగా చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మురికిపూడి హృదయ రాజు మాదిగను నియమించినట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గుంటూరు జిల్లా ఇన్చార్జి మంద వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా మురికిపూడిని పలువురు అభినందించారు.

వడ్డెరల మహా పాదయాత్ర

ప్రజాశక్తి - మంగళగిరి

ఎస్టీ రిజర్వేషన్ సాధన లక్ష్యంగా నిర్వహిస్తున్న వడ్డెర ల మహా పాదయాత్ర గురువారం మంగళగిరి చేరింది. నవంబర్ 22న తిరుపతిలో నాయకులు తురక అమరనాథ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్ర విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ వడ్డెర్లు అన్ని విధాలుగా ఎస్టీ రిజర్వేషన్‌కు అర్హులని అనేక కమిటీలు, కమిషన్లు భారత ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరిగింది అని తెలిపారు. ఆ కమిటీ కొన్ని జిల్లాల్లో పర్యటనలు జరిపి వడ్డెర కులస్తుల జీవనస్థితిగతులపై అధ్యయనం కూడ చేశారు తర్వాత ప్రభుత్వాలు మారడంతో సత్యపాల్ కమిటీ కి నిధులు మంజూరు చేయకపోవటంతో మధ్యంతరంగా సత్యపాల్ కమిటి ఆగిపోయిందని, ఇప్పటికైనా దానిని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధంప చేసి వచ్చే నివేదికను కేంద్రానిక పంపాలని కోరారు.కార్యక్రమంలో వడ్డెరఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి, వడ్డెర యువచైతన్యం రాష్ట్ర కార్యదర్శి కుంచాల కిషోర్, బిసి సంఘ నాయకులు రమణ , వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

24న మంగళగిరిలో క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి మంగళగిరి : జనవరి 23న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో జనవరి 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో గురువారం టీడీపీ కార్యాలయం, ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రథమ బహుమతి రూ. 2 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. లక్ష, తతీయ బహుమతి రూ. 50 వేలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు జనవరి 4వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 83676 08888 నెంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

తెనాలి త్రీటౌన్ ఎస్ఐగా పకాశరావు

ప్రజాశక్తి తెనాలి : పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇనస్పెక్టర్‌గా ఎన్ ప్రకాశరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన పల్నాడు ప్రాంతం పెదకూరపాడు, సత్తెనపల్లి, రొంపిచర్ల ఎస్సైగా విధులు నిర్వహించి తదుపరి సిసిఎస్ గుంటూరులో పనిచేశారు. అనంతరం విఆర్ కు వెళ్లిన ఆయన ప్రస్తుతం త్రీ టౌన్ ఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు. సీఐ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

టిడిపికి బీసీలు పట్టుకొమ్మలు : ఆలపాటి

తెనాలిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆలపాటి తదితరులు

ప్రజాశక్తి - తెనాలి: టిడిపికి బీసీ సామాజిక వర్గం ఎంతో అండగా నిలుస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి లీగల్ సెల్ సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలపాటి వారు రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దివి అనిత, అన్నం పిన్నారావు, నాయకులు తాడిబోయిన హరి ప్రసాద్, కేశన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో

ప్రజాశక్తి మంగళగిరి : తెలుగుదేశం పార్టీ నాయకులు తాడిబోయిన మహేష్ యాదవ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. గురువారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయం నియోజకవర్గ టీడీపీ నాయకులు తాడిబోయిన మహేష్ యాదవ్ రూపొందించిన మూడు రకాల క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, తోట పార్థసారథి, వల్లభనేని వెంకట్రావు, కేసంనేని శ్రీఅనిత, అమరా సుబ్బారావు, పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు పుస్తకాలు

ప్రజాశక్తి -దుగ్గిరాల : ఎపిపిఎస్‌సి పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని లైబ్రరీకి వచ్చి చదువుకోవచ్చునని స్థానిక గ్రంథాలయ ఇంచార్జ్ బి జ్యోతి తెలిపారు. గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షలకు నోటిఫికేషన్ జారీ చేసిన క్రమంలో దేశ చరిత్ర జాగ్రఫీతో పాటు జనరల్ నాలెడ్జి పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయానికి వచ్చాయని తెలిపారు.లబ్దిదారులు ఉపయోగించుకోవాలన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : మండలంలోని తాడికొండ శాఖా మహిళా గ్రంథాలయం గ్రంథాలయము పొన్నెకల్లు శాఖ గ్రంథాలయం లకు గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు పుస్తకము అందుబాటులో ఉన్నాయని లైబ్రేరియన్ జి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జి జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి ద్వారా ఆన్ డిమాండ్ పద్ధతుల్లో కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రూపు1,2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికి అవసరమైన పుస్తకాలు డిమాండ్ రిజిస్టర్‌లో నమోదు చేస్తే ఆ పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ సేవలు

ప్రజాశక్తి - చేబ్రోలు : అర్హులైన ప్రతి ఒక్కరూ తమ కుటుంబంలో రూ.25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ సేవలను పొందవచ్చని చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి అబ్రహం లింకన్, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ తెలిపారు. గురువారం చేబ్రోలు 1 సచివాలయంలో ఆరోగ్య శ్రీ సేవల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు ఆరోగ్య శ్రీ కార్డులు పూర్తి గా ఉచితంగా ఇస్తున్నామని, మధ్యవర్తులు ఎవరినీ నమ్మి మోసపోవద్దన్నారు. అర్హులు ఎవరికైనా కార్డు అందని వారు గ్రామ సచివాలయంలో కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంప్రదించి ఆరోగ్యశ్రీ కార్డును పొందవచ్చని తెలిపారు.

మహిళలు, చిరువ్యాపారులకు టిడిపి చేయూత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ మహిళ లకు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూర్తి భరోసా కల్పిస్తున్నారని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. స్త్రీ శక్తి ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో గురువారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నె కుసుమా, మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రాకృష్ణ వందన, మంగళగిరి నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి మొండితోక కళ్యాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ప్రాతూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, సంయుక్త సహకారంతో ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో గురువారం సాయంత్రం చిరు వ్యాపారులకు రెండు బడ్డీ కోట్లు, టిఫిన్ బండి, తోపుడు బండి, రిక్షా బండి, వెల్డింగ్ మిషన్‌లను టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అందచేశారు. అనంతరం రెండు కుటుంబాలకు రూ.5, 10వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబసు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, మంగళగిరి నియోజ కవర్గం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు పటాన్ జానీ ఖాన్, టిడిపి, జనసేన నాయ కులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం, ఆనందం : మంత్రి రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

క్రీడలతో ఆరోగ్యం, ఆనందం రెండూ సొంతమవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం గుంటూరులోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఆటల పోటీలను మంత్రి విడదల రజిని ప్రారంభించారు. మంత్రి రజనీ, ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, కమిషనర్ చేకూర్తి కీర్తి బాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద క్రీడా టోర్నిని ప్రారంభించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. 47 రోజులపాటు అతి పెద్ద క్రీడా సంబరాలను రాష్ట్ర వ్యాప్తంగా తాము నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 5.09 లక్షల స్పోర్ట్స్ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. 1.22 కోట్ల మంది క్రీడాకారులు, వీక్షకులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఐదు క్రీడాంశాల్లో 34.19 లక్షల మంది క్రీడాకారులు పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఇది ఒక చరిత్ర అని తెలిపారు. గతంలో ఎవరూ సాధించని రికార్డును తమ ప్రభుత్వం ఈ గొప్ప క్రీడా సంబరాల ద్వారా నమోదు చేసిందని పేర్కొన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే క్రీడలు మన జీవితంలో ఒక భాగం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక రోగాలు నియంత్రణలో ఉండాలంటే ఆటలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ మెగా టోర్ని వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఒక ప్రజలకు మంచి ఆరోగ్యం అందించడం, రెండోది అత్యంత ముఖ్యమైనది మట్టిలో మాణిక్యాలను వెతకడం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు తదితరులు మాట్లాడారు. మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి రజనీ

మెగా డీఎస్సీ విడుదల చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో ఖాళీ టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే మెగా డిఎస్సి విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డికి గురువారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందచేశారు. రాష్ట్రంలో దాదాపు 7 లక్షలకుపైగా అభ్యర్థులు గత ఐదు సంత్సరాలుగా శిక్షణ తీసుకుంటూ, నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారని కృష్ణకాంత్ తెలిపారు. ఈ ప్రభుత్వ హయాంలో ఒక్క డిఎస్సి కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని వెంటనే భర్తీ చేయట్లేదన్నారు. రాష్ట్రంలో టీచర్ పోస్టులు ఎన్ని ఖాళీలు ఉన్నాయో విద్యాశాఖ మంత్రికి తెలియకపోవడం శోచనీయం అన్నారు. సిగ్గుచేటు పార్లమెంటులో చెప్పిన లెక్కల ప్రకారం ఎపిలో 40వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇప్పటికే రాష్ట్రంలో 8వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. 1.88 లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట ఇప్పుడు కేవలం 1.69మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. మరోవైపు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ ఖాళీలు ఉంటే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. మరోవైపు జనవరిలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు రిటైర్డ్ అవుతున్నారన్నారు. రేషనలైజేషన్ పేరుతో 10వేలు, తెలుగు మీడియం రద్దు ద్వారా 15వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేశారన్నారు. నూతన విద్యా విధానం 2020 పేరుతో 5వేల ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయన్నారు. ఈ ప్రభుత్వానికి టీచర్ పోస్టుల భర్తీపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కిరణ్ కబీర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ధర్నా చేస్తున్న కార్మికులు

బిల్డింగ్ వర్కర్లకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉన్న ఉపాధి కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. వైయస్సార్ భీమా పథకాన్ని పనిచేసే కార్మికులందరికీ వర్తింపచేయాలని, సంక్షేమ పథకాలు అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 1214 ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 5,600 పెండింగ్ క్లైమ్స్‌ను వెంటనే పరిష్కరించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. పెరుగుతున్న సిమెంటు, ఐరన్ ఇతర ముడి సరుకుల ధరలు తగ్గకపోవటం వల్ల యజమానులు కొత్త ఇల్లు నిర్మాణానికి మొగ్గు చూపట్లేదని, ధరలు తగ్గించాలని కోరారు.అనంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమానికి యూనియన్ ఉపాధ్యక్షులు బి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ధర్నాలో యూనియన్ జిల్లా కోశాధికారి చింతల శ్రీను, నగర నాయకులు ఎస్.కె ఖాసిం, దీవెనరావు, కోటేశ్వరరావు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు విరివిగా రుణాలివ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

కౌలు రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో .జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్ష తన డిస్ట్రిక్ కన్సల్టేటివ్ కమిటీ మీటింగ్ (డీసీసీ), డిస్ట్రిక్ లెవల్ రివ్యూ కమిటీ మీటింగ్ (డీఎల్ఆర్సీ) బ్యాంకర్లు, జిల్లా అధికారులతో జరిగింది. సమావేశంలో ఎజెండా అంశా లపై కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడు తూ జిల్లాలో అత్యధికంగా పంటలు సాగు చేస్తున్నది కౌలు రైతులే అని వారిని ఇబ్బందులకు గురి చేయకుండా, వారికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పంట రుణాలు విరివిగా అందించాలన్నారు. ఇప్పటి వరకు కౌలురైతులు 7,339 మందికి కేవలం రూ.44.90 కోట్లు మాత్రమే రుణాలు అందించారన్నారు. ఇప్పటి వరకు 29 శాతమే లక్ష్యం పూర్తి చేయబడిందన్నారు. రాబోయే మూడు నెలల్లో వంద శాతం కౌలు రైతులకు రుణాలు అందించాలన్నారు. అలాగే విద్యా రుణాలు రూ.221 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.59.29 కోట్లు మాత్రమే ఇవ్వటంపై కలెక్టర్ విచారం వ్యక్తం చేశారు. ప్రాధాన్యత రంగానికి సంబంధించిన గృహ రుణాలు రూ.813 కోట్లకుగాను రూ.88.05 కోట్లు మాత్రమే ఇవ్వడం ఏంటని అభ్యంతరం వ్యక్తం చేశారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచటానికి, మెరుగైన ఉపాధి కల్పించటానికి, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించ టానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తతో అమలు చేస్తున్న పథకాలకు నిర్దేశిత లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసి జిల్లా ప్రగతిలో బ్యాంకర్లు బాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో రీజనల్ హెడ్, డిజియం యూనియన్ బ్యాంక్ఆఫ్ ఇండియా కుందన్‌లాల్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం జి.శరత్ బాబు, ఆర్బీఐ మేనేజర్ శంకర్ జిత్ ఎం భజని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా నరసరావుపేట, గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరాల్లో వంట చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సమ్మె శిబిరాలను సందర్శించి మద్దతు తెలిపిన ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద గురువారం వంటా వార్పు కార్యక్రమం ద్వారా నిరసన తెలిపారు. ఉద్యోగులు రోడ్డుపైనే వంట చేసి, అక్కడే అల్పాహారం తీసుకున్నారు. సమ్మె శిబిరంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏచిష్టి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై కృష్ణకాంత్, ఎంఇఒ విజయభాస్కర్ తదితరులు పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని అన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి, రెగ్యులర్ చేయాలన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అందరికి మినియం ఆఫ్ టైం స్కేల్, హెచ్ఆర్ఎ, డిఎ ఇవ్వాలని, ప్రస్తుత పార్ట్ టైం విధానాన్ని రద్దు చేసి, ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జెఎసి జిల్లా నాయకులు ప్రకాష్, అబ్దుల్ రెహమాన్, కిరణ్ కుమార్, శివపార్వతి, మాధురి, దుర్గా, జెఎసి జిల్లా చైర్మన్ బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీలో గత ఎన్నికలకు ముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోని వస్తే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేయకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులను నిలువునా మోసం చేశారని సమగ్ర శిక్షా ఉద్యోగులు విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ఏంజెల్ టాకీస్ వద్ద గల ధర్నా చౌక్ లో 21 వ తేదీ నుండి చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతూనే ఉంది. గురువారం సమ్మె శిబిరం వద్ద నడిరోడ్డుపై వంటావార్పు కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సి.ఆర్.టి టి.శేషలత మాట్లాడుతూ తక్షణమే టైం స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, రెగ్యులర్ చేయాలని, రూ 10 లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు పి.సాంబశివరావు, పి రామకృష్ణ, షేక్ అబ్దుల్ సత్తార్, వెంకట్, శ్రీకాంత్, డి.మస్తాన్, అంజిరెడ్డి, దివ్యాంగ ఉద్యోగులు యర్రా సుబ్బాయమ్మ, బాషా 160 మందికి పైగా ఆయా విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు :గత ఎన్నికల్లో గ్రామ పంచాయతీ కార్మికులకు సిఎం ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ డిమాండ్ చేశారు. ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుంటూరు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల 9 నెలలు గడిచిందని మరో మూడు నెలల్లో ఎన్నికలకు వెళుతున్నా ఇంత వరకూ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, చిరుద్యోగులందరికీ రూ.10 వేలకు తక్కువ లేకుండా జీతం చెల్లిస్తామని హామీలు గుప్పించారని వీటిలో ఒక్కటి కూడా అమలు చేయలేదని తెలిపారు. కాగా గ్రీన్ అంబాసిడర్లుగా పనిచేస్తున్న వారిని అనేక మందిని ఈ కాలంలో ఉద్యోగాలలో నుండి తొలగించారని, చాలాచోట్ల రూ.6000 మాత్రమే జీతం ఇస్తున్నారని అన్నారు. ఈ జీతం కూడా కొన్ని పంచాయితీలలో ఏడాదికాలంగా చెల్లించలేదన్నారు. ఈ స్థితిలో వారి కుటుంబాలు ఎలా జీవించాలని ప్రశ్నించారు. రొటీన్‌గా ఇవ్వాల్సిన యూనిఫారం, సబ్బులు, నూనెలు, గుర్తింపు కార్డులు తదితర కనీస సౌకర్యాలు కూడా అనేక పంచాయతీలలో అమలు చేయకపోవడం, దీనిపై తగిన పర్యవేక్షణ అధికారుల నుండి లేకపోవడం శోచనీయమని అన్నారు. జిల్లా కోశాధికారి డివి నరసింహారావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అధికారులను పదేపదే వేడుకుంటున్నా కనీసమైన కరికరం కూడా చూపించడం లేదని, కరోనా తిరిగి విజంభిస్తున్న నేపథ్యంలో మాస్కులు, గ్లౌజులు కూడా పంచాయతీ కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం జిల్లా పంచాయతీ అధికారి కె .శ్రీదేవికి వినతి పత్రం అందచేశారు. డిపిఒ స్పందిస్తూ బకాయి జీతాలు, యూనిఫారం, సబ్బులు, నూనెలు తదితర స్థానిక సమస్యలన్నీ పరిష్కారం చేసేందుకు జిల్లాలో తగిన ఆదేశాలు ఇస్తామని, హెల్త్ అలవెన్స్ తదితర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కే సుబ్బారావు టి సంధ్య టి సాంబయ్య ఎం రమేష్ సిహెచ్ రవీంద్ర పి మేనకరావు ఎన్ వెంకటేశ్వరు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న పంచాయితీ కార్మికులు